ChimataMusic.com
Patha Patala Parnasala

# ఓరబ్బీ చెబుతాను.. ఓలమ్మీ చెబుతాను

చిత్రం: ఖైదీ బాబాయ్ (1974)

పాడినవారు: ఘంటసాల, జానకి

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

ఓరబ్బీ చెబుతాను.. ఓలమ్మీ చెబుతాను

పండగపూటా ఒక నిండు నిజం చెబుతాను

ఏం చెబుతావు?

వాడు పగవాడు కాడు మంచి మగవాడని

వాడు పగవాడు కాడు మంచి మగవాడని

ఓరబ్బీ చెబుతాను.. ఓలమ్మీ చెబుతాను

పచ్చని పైరు మీద బాస చేసి చెబుతాను

ఏం చెబుతావు?

ఇది పల్లె కాదు చల్లని రేపల్లని

ఇది పల్లె కాదు చల్లని రేపల్లని

ఓరబ్బీ చెబుతాను..

ఓలమ్మీ చెబుతాను

చరణం 1:

చెడ్డపనికి ఉంటుంది చెరశాల శిక్ష

మంచిపనికి ఉంటుంది మరోరకం శిక్ష

ఓయ్.. చెడ్డపనికి ఉంటుంది చెరశాల శిక్ష

మంచిపనికి ఉంటుంది మరోరకం శిక్ష

ఈ శిక్ష నీకు వేసి మా కక్ష తీర్చుకుంటే

ఈ శిక్ష నీకు వేసి మా కక్ష తీర్చుకుంటే.. నువ్వేమంటావు?

నాయాల్ది.. ఈ శిక్షయే శ్రీరామరక్ష అని

ఈ చెరశాలే మరుజన్మకు ఉండాలని కోరుకుంటాను.. ఇంకేమంటాను

ఓరబ్బీ చెబుతాను..

ఓలమ్మీ చెబుతాను

<u>చరణం 2:</u>

ఈ పల్లె నన్ను మన్నించి పగవాడంటున్నది

ఒక తల్లి మనసు నన్నింకా పగవాడంటున్నది

ఈ పల్లె నన్ను మన్నించి పగవాడంటున్నది

ఒక తల్లి మనసు నన్నింకా పగవాడంటున్నది

ఈ తప్పు ఎవరిదంటే.. ఇది తప్పేదెప్పుడంటే

ఈ తప్పు ఎవరిదంటే.. ఇది తప్పేదెప్పుడంటే.. నువ్వేమంటావు?

ఓలమ్మో.. ఇది విధిచేతిలోని వింతవేట అని

దీని తుది గెలుపు నీది నాది కానే కాదనీ అనుకుంటాను.. ఇంకేమంటాను

ఓరబ్బీ చెబుతాను.. ఓలమ్మీ చెబుతాను

పండగపూటా ఒక నిండు నిజం చెబుతాను

ఏం చెబుతావు?

వాడు పగవాడు కాడు మంచి మగవాడని

వాడు పగవాడు కాడు మంచి మగవాడని

ఓరబ్బీ చెబుతాను.. ఓలమ్మీ చెబుతాను

పచ్చని పైరు మీద బాస చేసి చెబుతాను

ఏం చెబుతావు?

ఇది పల్లె కాదు చల్లని రేపల్లని

ఇది పల్లె కాదు చల్లని రేపల్లని

ఓరబ్బీ చెబుతాను..

ఓలమ్మీ చెబుతాను